21.06.2004

ఆర్‌బిఐ 2004/259

డిబిఓడి/పెఎమ్ఎల్/ బిసినెం. 101/14.01.001/2003-04

అన్ని వాణిజ్య బ్యాంకుల

ప్రధాన కార్యనిర్వహణాధికారులకు

(ఆర్ఆర్‌బిలను మినహాయించి)

ఆర్యా,

**ప్రస్తుతం ఉన్న ఖాతాలకు మీవితె/కెవైసి మార్గదర్శకాలు**

1. పై విషయం గురించి జారీ అయిన మా మాస్టర్ సర్క్యులర్ (డిబిఓడి నెం. ఎఎమ్ఎల్ బిసి 18/14.01.001/2002-03 తేది 16.8.2002)ని గమనించండి. దాంట్లోని పేరా-3లో ప్రస్తుత ఖాతాలకు మినహాయించిన **మీవితె/కెవైసి** పద్ధతులను వీలయినంత త్వరగా ముగించమని కోరాం. తరవాత విడుదల చేసిన మాస్టర్ సర్క్యులర్‌లో(డిబిఓడి ఎఎమ్ఎల్ నెం.47/14.01.001/2003-04 తేది 24.11.2003; డిబిఓడి ఎఎమ్ఎల్ నెం. 129/14.01.00/2003-04 తేది 16.12.2003) **కెవైసి/మీవితె సూచన**లను ప్రస్తుత ఖాతాలకు సూచించిన కాలపరిమితిలోగా ముగించమని కోరడమయినది.

2. ఈ సందర్భంగా 2004-05 ఏడాది విధాన ప్రకటనలోని నెం. 126 పేరాను గమనించండి. దీన్ని, గవర్నర్ లేఖతో (నెం. ఎమ్‌పిడి.బిసి.249/07.01.279/2003-04 తేది 18.5.2004 ప్రతిలోని పేరాతో జతపరిచాం) పంపుతున్నాం.

3. మీ మండలితో సంప్రదించి ఈ పాటికే **కెవైసి/మీవితె** విధానం ఏర్పరచుకొని ఉంటారనుకొంటాము. వాటిని కొత్త ఖాతాలకు పాటించాలి. ప్రస్తుతం ఉండే చిన్న ఖాతాదార్లకు ఇబ్బంది కలగకుండా ఉండటానికి **కెవైసి/మీవితె** విధానాలను సూచించిన సమయంలోపల పాటించాలి. రూ.10 లక్షలకు మించి లేదా అసాధారణ రీతిలో లావాదేవీలు జరుగుతున్నాయని అనుమానం ఉంటే, ఇవన్నీ జమ, ఖర్చులు ఆర్థిక సంవత్సరంలో 31.03.2003 నాటికి జరిగి ఉంటే సదరు ఖాతాలకు **కెవైసి మీవితె** విధానాలు పాటించాలని ఆపాటింపు 31.12.2004 కల్లా ముగించాలని బ్యాంకులు నిర్ణయిండమయినది.

4. ట్రస్టు/కంపెనీల/ సంస్థల, మత/ధార్మిక సంస్థల, ఇతరాల లేదా అటర్నీ అధికారాదేశంతో తెరిచిన ఖాతాలకు **కెవైసి/మీవితె** విధానాలను బ్యాంకులు, స్థానిక స్థితిగతులకు అనుగుణంగా, కఠినంగా 31.12.2004 కల్లా అమలుచేయాలి.

మీ విధేయుడు

**(ప్రశాంత్ శరణ్)**

చీఫ్ జనరల్ మేనేజర్

---

2004-2005 ఏడాదికి ఏడాది విధాన ప్రకటన నుంచి సంగ్రహం

**(i) కవైసి/మీవితె మరియు వినియోగదారు సంబంధం గోపనీయత**

126. ఇటీవలి కాలంలో అక్రమ ద్రవ్యవినియోగ (మని లాండరింగ్) నిరోధం అధిక ప్రాధాన్యం సంతరించుకొంది. ఈ దిశగా మీ వినియోగదారును తెలుసుకోండి. **మీవితె/కవైసి** సూత్రాన్ని బ్యాంకులు అనుసరించడం ద్వారా అక్రమ ద్రవ్య వినియోగం, తీవ్రవాదానికి ఆర్థిక సహాయం చేసే చర్యలను ఏదుర్కోనవచ్చును. అగస్టు 2002 లో బ్యాంకులకు సముచిత **కవైసి/మీవితె** విధానాలు పాటించి, సముచిత పత్రాలద్వారా వినియోగదారుని గుర్తింపును కనుక్కోమని సూచించాం. అయితే ఆ పద్ధతుల ద్వారా సాధారణ పౌరులకు బ్యాంకింగ్ సేవలను తిరస్కరించకూడదు. డిసెంబర్ 2002లో, అగస్టు 2002 కన్నా ముందు తెరిచిన ఖాతాలను సమీక్షించమని కోరాం. దశలవారీగా అన్ని ఖాతాలకు ఈ పని ముగించే చర్యలు తీసుకోమని ఆఖరి తేదీ డిసెంబర్ 2004గా నిర్ణయించాం. ఈ సందర్భంలో దిగువసూచనలు ఇస్తున్నాం.

- కొత్త ఖాతాలకు మండళ్ళు సూచించిన కవైసి/మీవితె విధానాలను పూర్తిగా బ్యాంకులు వర్తించాలి; ప్రస్తుత ఖాతాలకురూ. 10 లక్షల కన్నా మించిన జమ/ఖర్చు లావాదేవీలున్న ఖాతాలకు లేదా అసాధారణ లావాదేవీలున్నాయని బ్యాంకు అనుమానిస్తున్న ఖాతాలకు పరిమితం చేయవచ్చు.
- ట్రస్టులు, మధ్యవర్తులు, అటర్నీ అధికారాదేశంలో కార్యకలాపాలు జరుపుతున్న అన్ని ఖాతాలకు బ్యాంకులు **కవైసి/మీవితె** పద్ధతులు వర్తించాలి. వీటిని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా, కఠినంగా డిసెంబర్ 2004 కల్లా పాటించాలి.